కలెక్టరేట్‌లో తెలంగాణ అమరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ

కలెక్టరేట్‌లోని వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టరేట్‌లోని వేడుకల్లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

బచ్చన్నపేటలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ విశాలాక్షి

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

- అందరి భాగస్వామ్యంతో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం..
- టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రగతి సాధించారు
- రాష్ట్ర అవతరణ వేడుకల్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

దేవరుప్పులలో ఉద్యమకారులను సన్మానిస్తున్న నాయకులు

పాలకుర్తిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నాగిరెడ్డి

జనగామ, జూన్ 02 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరిస్తూ అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రగతిని వివరించారు. ఆరు దశాబ్దాల పాటు జరిగిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రం అత్యంత ప్రగతిశీలంగా రూపుదిద్దుకుంటూ దేశానికే ఆదర్శంగా నిలవడం గర్వకారణమని అన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధితో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సర్కారు వైద్యంలో పెనుమార్పులు తెచ్చామని, ఇంటింటికి తాగునీరు, రైతాంగానికి చేసిన మేలు, మహిళా సంక్షేమం, పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి, వ్యవసాయంలో సాధించిన విజయాలను ఆయన వివరించారు. 2024 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో జిల్లా నుంచి 6,692 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వీరిలో 6,569 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఇంటర్‌లో జిల్లాలో 10,551 మంది విద్యార్థులు రాయగా 6,594 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రగతి సాధించాయని తెలిపారు. ఇటీవల శాసన సభ, పార్లమెంటు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం సంతోషంగా ఉందని షేక్‌రిజ్వాన్‌బాషా అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 76.34 శాతం ఓటింగ్ పోల్ అయ్యిందని, దీనికి సహకరించిన అధికారులను, ప్రజలను కలెక్టర్ అభినందించారు. లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న జనగామ జిల్లా ఓటింగ్ శాతం 2019లో 68.26, 2024లో 74.96 ఓటింగ్ నమోదైందని తెలిపారు. 6.6 ఓటింగ్ శాతం పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన ఓటర్లు, అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జనగామ ఆర్డీవో కొమురయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..

జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ జాతీయ జెండాను ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిలు సుచరిత, సందీప, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటరాం నర్సయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలగుందల చంద్రబుషి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముత్యాల స్టీఫెన్, భిక్షపతి ఏజీపీ రాంగోపాల్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు, లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేకల కళింగరాజు, సిద్దెంకిలో ఎంపీడీవో ఉప్పగల్లు సంపత్‌కుమార్, ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, వివిధ పార్టీల నాయకులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసిన జయజయహే తెలంగాణ గీతాన్ని మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లోని జీపీల వద్ద వినిపించారు. స్థానిక జీపీ కార్యాలయంలో డీఎవో, ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ విశాలాక్షి, మండల పరిషత్ ఆవరణలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, సొసైటీలో చైర్మన్ పూర్ణచందర్, దవాఖానలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సతీశ్, గ్రామ పంచాయతీలో కార్యదర్శి అనిల్‌రాజు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, బీజేపీ నాయకుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్తూపానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఆలింపూర్‌లో ప్రత్యేకాధికారి విద్యాకర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించగా, ఎంపీటీసీ మసూద్ హాజరయ్యారు. బచ్చన్నపేటలో ఎంపీటీసీ నల్లగోని పుష్పాబాలకిషన్ గౌడ్, ఆల్వాల రాధాఎల్లయ్య, అరుణాఐలయ్య, గూడెపు లతాశ్రీతిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీస్‌లో ఆర్డీవో డీఎస్ వెంకన్న, ప్రభుత్వ దవాఖాన ఆవరణలో వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి డాక్టర్ సుగుణాకర్‌రాజు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అమరవీరుల పోరాటంతో సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో సర్కారు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారు వివరించారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, ఎంపీడీవో ఆవుల రాములు, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ టీ వెంకటేశం, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ కార్యాలయంలో చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి, గోనె మైసిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సైలు ఎం సాయి ప్రసన్నకుమార్, ఎం లింగారెడ్డి, ప్రభుత్వ దవాఖానలో వైద్యాధికారులు దువ్వల లింగమూర్తి, భూక్యా రవిరాథోడ్, పాలకుర్తి గ్రామ పంచాయతీ, రైతు వేదిక కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి చారి, ఏడీఏ పరశురాం నాయక్, పీఆర్ కార్యాలయంలో డీఈ చారి, సోమేశ్వరాలయంలో ఈవో లక్ష్మీప్రసన్న, సూపరింటెండెంట్ కొత్త పల్లి వెంకటయ్య, విద్యుత్ ఏడీఈ కార్యాలయంలో ఏడీఈ తిలక్, ఏఈ ఏ రణధీర్ రావు, రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో డీఈ జీవన్‌కుమార్, ఎక్సైజ్ ఆఫీస్‌లో సీఐ బీ సంతోష్ రెడ్డి, మిషన్ భగీరథ డీఈ కార్యాలయంలో డీఈ సంధ్యారాణి, ఏఈ ప్రశాంతి, కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్, మండల అధ్యక్షులు గిరగాని కుమార్, రాపాక సత్యనారాయణ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : తెలంగాణ ఉద్యమంలో అమరుడైన కాశోజు శ్రీకాంతాచారి తండ్రి వెంకటాచారి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొల్లపల్లి స్టేజీ వద్ద శ్రీకాంతాచారి విగ్రహం వద్ద ఎంపీపీ బస్వ సావిత్రి నివాళులర్పించారు. తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ హుస్సేన్, మండల పరిషత్‌లో ఎంపీపీ బస్వ సావిత్రి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చెన్న కేశవులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆయా పార్టీల నాయకులు ఎగురవేశారు. ఉద్యమ సమయంలో పనిచేసిన నాయకులు, జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ యుగేందర్, జనగామ రూరల్ సీఐ ఆఫీస్‌లో సీఐ శ్రీనివాస్‌యాదవ్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీపీ వరలక్ష్మి మాట్లాడుతూ అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర సారమన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆమె సూచించారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండల కేంద్రంలో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చింత రాజు, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ శంకరయ్య, ఆయా గ్రామపంచాయతీల్లో కార్యదర్శులు, ప్రవీణ్‌కుమార్, సీతారాంనాయక్, సొసైటీ చైర్మన్లు మల్గ శ్రీశైలం, బుషిగంపల ఉపేందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు కేమిడి యాదగిరి, ఎడ్ల రాజు, దూసరి గణపతి, బిట్ల బాబు, కీసర దిలీప్‌రెడ్డి, తాటిపాముల రమేశ్, ఏలె మూర్తి, బోయిని మల్లేశం పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ సరస్వతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ముత్యం రాజేందర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీ విమల, ఆర్ఐ కల్వల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, మండల ఇన్‌చార్జి తీగల మహేందర్, మాలోత్ రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనుకంటి రవీందర్, నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, తొటి సునిల్, యాదవరెడ్డి పాల్గొన్నారు. చిల్పూరు మండలంలోని పల్లగుట్టలో బీఆర్ఎస్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉద్యమ నేత కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బత్తిని శ్రీనివాస్, దార అనిల్, అశోక్, కలకోల చొక్కయ్య, నరెముల రాములు, కొత్తం రవీందర్, బెల్లి రవి, ఇస్రం యాదగిరి, వెల్పుల ఐలయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ ఆంజనేయులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రవి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈవో శిరీష, ప్రశాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి విష్ణు, పీఏసీఎస్‌లో సొసైటీ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, జాతీయ జెండాలను ఎగురవేశారు. జడ్పీటీసీ ఇల్లందుల బేబి, జఫర్‌గఢ్, హిమ్మత్‌నగర్ ఎంపీటీసీ సభ్యులు రజిత, స్రవంతి, నీలమ్మ, సొసైటీ వైస్ చైర్మన్ ఎం నర్సింగం, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు శంకర్, ఎంపీడీవో సుమన్, నాయకులు గుజ్జరి రాజు, ఇల్లందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకన్న

దేవరుప్పులలో అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీకాంతాచారి తండ్రి వెంకటాచారి

రఘునాథపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి

లింగాలఘనపురంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చిట్ల జయశ్రీ

జనగామ రూరల్ : పెంబర్తిలో జెండాను ఎగురవేసిన నాయకులు

చిల్పూరు : పల్లగుట్టలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జఫర్‌గఢ్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుదర్శన్

పాలకుర్తి ఠాణాలో జెండా వందనం చేస్తున్న సీఐ, ఎస్సైలు

జఫర్‌గఢ్‌లో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు

దేవరుప్పుల : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ హుస్సేన్

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న సుగుణాకర్‌రాజు

చిల్పూరులో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ సరస్వతి

చిల్పూరులో జెండావిష్కరిస్తున్న ఎంపీపీ సరిత

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Pharmacist, Financial Counsellors, Personal Assistant, Nursing Staff, Typist, for a reputed Hospital. Cont: 7337313271, 9949499959.
NTW-00

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724

WANTED FEMALE TELECALLERS

★Urgent Requirement for ICICI, HDFC Bank Personal Loans Fresher Female Tele-Callers, Vacancies: 40, Sal+Inc. etc.., Job Location: HNK, Cont: 8886188690.
NTW-5697

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

సామూహిక అక్షరాభ్యాసం

జనగామ, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : న్యూవావ్ కిడ్జ్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక అక్షరాభ్యాసాన్ని వేదపండితులు రాజేశ్వరచార్యులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి చిన్నారుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాల్దె గణేశ్, మోటె స్వప్న, కర్రె కృష్ణ పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులు, తల్లిదండ్రులు

బోరు బండి బోల్తాపడి వ్యక్తి మృతి

జనగామ రూరల్, జూన్ 2: ఓ రైతు పొలంలో బోరు వేసి వస్తున్న క్రమంలో అదుపుతప్పి బోల్తా పడగా ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ఆరుగురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన ప్రకారం.. జనగామ మండలం వడ్లకొండకు చెందిన ఓ రైతు పొలంలో ఆదివారం బోర్ వేశారు. సాయంత్రం బోరు బండితో జనగామకు వస్తుండగా అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో ఒడిశాకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. అతడు ఈరోజే పనిలోకి రావడంతో పూర్తి వివరాలు తెలియలేదని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని జనగామలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

స్టేషన్‌ఘనపూర్ : హైవేపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం సాయంత్రం మండలంలోని చాగల్లు శివారులో జరిగింది. చాగల్లుకు చెందిన ఆకుల బుగులయ్య కొత్తపల్లి శివారులోని వ్యవసాయ బావి వద్దకు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో చాగల్లు శివారులోని జాతీయ రహదారిపై రోడ్డు క్రాస్ చేస్తుడంగా పాలకుర్తి మండలం మల్లంపల్లి బిక్యానాయక్ తండాకు చెందిన బానోత్ రఘు బైక్‌పై వస్తూ ఢీకొట్టాడు. గాయాలైన బుగులయ్య, రఘును వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు.

సర్కారు దవాఖానలో మెరుగైన వైద్యం

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

బచ్చన్నపేట, జూన్ 2 : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మెరుగైన వైద్యం అందుతున్నదని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గర్భిణులు, బాలింతలు ప్రైవేటు దవాఖానలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ దవాఖానను వినియోగించుకోవాలని కోరారు. ఆదివారం ఆయన మండల వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆసుపత్రిలో 24గంటలూ విద్యుత్ ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. డాక్టర్లు 24గంటలు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. జిల్లాలోని అన్ని సీహెచ్‌సీల కంటే స్థానికంగా సాధారణ ప్రసవాల్లో రికార్డు సాధించామన్నారు.

సరిపడా వైద్య సిబ్బంది, డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, రోగులను కంటికి రెప్పలా చూసుకుంటారని ఆయన తెలిపారు. సమావేశంలో డాక్టర్ మహేశ్, రూపాదేవి, సీహెచ్‌వో జంగమ్మ, హెచ్‌ఈవో బుచ్చిరెడ్డి, హెడ్‌నర్సు రోహిణి, స్టాఫ్‌నర్సు శ్రీలత, కవిత, సిబ్బంది రాజు, ఫార్మసిస్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, జూన్ 2: మండలంలోని దర్దేపల్లి శివారు గూడోల్ల గూడేనికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్ల రాములు ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఉప సర్పంచ్ నల్ల బుచ్చయ్యను ఓదార్చారు. నల్ల రాములు మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని ఎర్రబెల్లి పేర్కొన్నారు. మృతుడు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ గూడ రాఘవులు, మంద కుమార్, గూడ మల్లయ్య ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బచ్చన్నపేట, జూన్ 2 : మండలంలోని పోచన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి ఎల్లమ్మ ఆలయం వద్ద కలుసుకున్నారు. రెండు దశాబ్దాల అనంతరం వారు కలుసుకుని నాటి తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని ఆదుకోవాలని తీర్మానించారు. పిన్నింటి స్వప్న, మామిడి సురేశ్, పోతుల శోభ, జూకంటి గణేశ్, ఆకుల వెంకటేశ్, కానుగంటి వెంకటేశ్, ముదాం, తిర్మల్, సుమన్, పరమేశ్వరి, కవిత, ఉమ, రాణి, రమేశ్, సిద్దిరాములు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని నష్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-2006 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి గుర్తులను వారు నెమరువేసుకున్నారు. నాడు విద్యా బోధన అందించిన గురువులు యాదవరెడ్డి, దేవదాస్, శ్రీనివాస్, రత్నమాల, విశాలాక్షి, శివ నాగేశ్వర్‌రావు, ప్రస్తుత హెచ్ఎం శ్రీదేవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిర్ర లక్ష్మణ్, మోడం రాకేశ్, యావగోని చంద్రశేఖర్, పాశం ప్రశాంత్, పూర్వ విద్యార్థులు శారద, శరణ్య, సంధ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎల్లమ్మ ఆలయం, నష్కల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో పూర్వ విద్యార్థులు

కేసీఆర్ వీరాభిమాని తనయుడి బర్త్‌డే

తెలంగాణ ఆవిర్భావం రోజున వేడుక

తనయుడి బర్త్‌డే వేడుకలు నిర్వహిస్తున్న అభినాష్

జనగామ, జూన్ 2(నమస్తే తెలంగాణ) : జూన్ 2, 2018 న జన్మించిన తన తనయుడి పేరు ఉద్యమనేత కేసీఆర్గా.. షాపు పేరు కేసీఆర్ సెలూన్‌గా నామకరణం చేసిన జనగామ బాణాపురం కాలనీకి చెందిన బీఆర్ఎస్ వీరాభిమాని కొత్తపల్లి అభినాష్ కేసీఆర్ ఫ్లెక్సీతో ఆదివారం కొడుకు 6వ సంవత్సరం జన్మదిన వేడుకను నిర్వహించాడు. బీఆర్ఎస్ జెండాతో చిన్నారి కేసీఆర్ చేత కేక్ కట్ చేయించి తినిపించాడు.

జాతీయ జెండాకు అవమానం

బకెట్‌లో కర్రకు అమర్చడంతో పడిపోయిన వైనం

ఎంఈవో కార్యాలయంలో కిందపడిన జాతీయ జెండా

జనగామ రూరల్, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున జాతీయ జెండాకు అవమానం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. జనగామలోని ఎంఈవో కార్యాలయంలో ఆదివారం జాతీయ జెండాను ఎగురవేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కానీ అక్కడ జెండా గద్దెను నిర్మించకపోగా ఓ బకెట్ ఉంచారు. అందులో రాళ్లు వేసి కర్రకు త్రివర్ణపతాకాన్ని ఏర్పాటు చేసి ఉదయం ఆవిష్కరించారు. జెండా కర్ర ఎత్తుగా ఉండడంతో కొద్దిసేపు అనంతరం బ్యాలెన్స్ ఆగక జాతీయ జెండా కర్రతోసహా నేలపై పడింది. అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

చిల్పూరు, జూన్ 2 : గ్రామీణ